ఉమ్మడి వరంగల్
తరంగాలు
హనుమకొండ - వరంగల్ - జనగామ - మహబూబాబాద్ - భూపాలపల్లి - ములుగు

తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460



## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా

# జాగ్రత్తలు పాటించాలి

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా

వర్ధన్నపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాల,ఎస్సీ బాలికల వసతి గృహం తో పాటు ఇల్లంద కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల తనిఖీ చేసిన కలెక్టర్...





**తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట:** సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు పాటించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా పాఠశాల నిర్వాహకులను ఆదేశించారు.ఆదివారం వర్ధన్నపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలను, ఎస్సీ బాలికల వసతి గృహాన్ని, వర్ధన్నపేట మండలం ఇల్లంద కేజీబీవీను వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా

2

## బహుజన రాజ్యాధికారం కోసం

# పోరాటం చేయాలి

- కులగణన చేస్తే బహుజనులకు మేలు.
- ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ఓబిసి చైర్మన్ డాక్టర్ కత్తి వెంకటస్వామి.
- సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాలు నెరవేర్చాలి.
- గౌడ కులస్తులు రాజకీయ శక్తులుగా ఎదగాలి.
- మోకు దెబ్బ జాతీయ అధ్యక్షులు అమరవేణి నర్సాగౌడ్.
- ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374 వ జయంతి వేడుకలు.
- సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ కమిటీ, మోకుదెబ్బ ఆధ్వర్యంలో వేడుకలు.
- డివిజన్ వ్యాప్తంగా జయంతి వేడుకలకు తరలిన గౌడ కులస్తులు.
- హాజరైన కాంగ్రెస్ పార్టీ నేతలు వివిధ బహుజన సంఘాల నాయకులు.



**తరంగాలు ప్రతినిధి /నర్సంపేట:** జనాభా ప్రాతిపదికన అధిక శాతం ఉన్న బహుజనలు రాజ్యాధికారం కోసం పోరాడాలని తెలంగాణ ఉద్యమకారుడు, ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ఓబీసీ చైర్మన్ ప్రొఫెసర్ డాక్టర్ కత్తి వెంకటస్వామి గౌడ్ పిలుపునిచ్చారు.తొలి బహుజన యోధుడు శ్రీశ్రీశ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374వ జయంతిని పురస్కరించుకొని నర్సంపేట పట్టణంలోని పాకాల సెంటర్ లో ఆయన విగ్రహం వద్ద జయంతి వేడుకలను గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ,నర్సంపేట పట్టణ సర్దార్ సర్వాయి పాపన్న

2

## తొర్రూర్ ఎస్‌బిఐ లో

# అగ్ని ప్రమాదం

ఎస్‌బిఐ బ్యాంకులో కంప్యూటర్ సర్కిట్...
కంప్యూటర్లు వివిధ రకాల డాక్యుమెంట్స్ మరియు కొంత వరకు ఫర్నిచర్ దగ్నం...
తొర్రూర్ లో ఫైర్ స్టేషన్ లేకపోవడంతో ఇబ్బంది పడుతున్న ప్రజలు




**తరంగాలు/తొర్రూర్:** స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఎస్ బి ఐ ) బ్యాంక్ లో రెండు కంప్యూటర్లలో సర్క్యూట్ వలన స్వల్ప మంటలు చెలరేగి బ్యాంక్ మొత్తం పొగతో కమ్ముకుపోయిన సంఘటన మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణ కేంద్రంలో చోటుచేసుకుంది. బ్యాంక్ సిబ్బంది తెలిపిన కథనం ప్రకారం...ఆదివారం బ్యాంక్ కు సెలవు కాబట్టి బ్యాంక్ సిబ్బంది,బ్యాంక్ కు కావలసిన పనులు చేస్తుండగా...పైన ప్రస్తుతం బ్యాంక్ లో ఒక్క కంప్యూటర్ లో చిన్నగా పొగ రావడం

2

## తీన్మార్ మల్లన్నకు స్వాగతం పలికిన కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్

2

## ఆర్యవైశ్యులను అన్ని విధాలుగా

# ఆదుకుంటాం

### పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డి






**తరంగాలు / తొర్రూర్:** సమాజంలో పేద ప్రజలకు అన్ని విధాలుగా సహకరించే ఆర్యవైశ్యుల అభ్యున్నతి కోసం అన్ని విధాలుగా ఆదుకొని వారి అభివృద్ధికి సహకరిస్తామని పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డి అన్నారు. ఆర్యవైశ్య సంఘాలు ,వాసవి క్లబ్స్ ఆధ్వర్యంలో ఆదివారం తోరూర్ డివిజన్ కేంద్రంలోని బృందావన్ గార్డెన్ లో ఏర్పాటుచేసిన శ్రావణమాస వనభోజనాల కార్యక్రమానికి, తొర్రూర్ పట్టణ

2

2

2

# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు పాటించాలి

(మొదటి తరువాయి)

రికార్డులు, విద్యార్థుల హాజరు పట్టికను పరిశీలించారు.ఆశ్రమ పాఠశాలల విద్యార్థులతో ముచ్చటించారు. పాఠశాలల్లోని పిల్లలకు మౌలిక వసతులు, బోజన సౌకర్యాలు ఎలా ఉన్నాయి అనే విషయాన్ని పిల్లలతో స్వయంగా మాట్లాడి తెలుసుకోవడం తో పాటు విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.అనంతరం కలెక్టర్ విద్యార్థులకు పలు సబ్జెక్టులకు సంబంధించి ప్రశ్నలను అడిగి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు భోజనం మెనూప్రకారంగా పౌష్టిక ఆహారం అందించాలని అన్నారు. ఇల్లంద కెజిబివి లో ఇటీవల కలెక్టర్ ఫిర్యాదుల పెట్టెను ఏర్పాటు చేశారు.ఆ ఫిర్యాదుల పెట్టెను తెరచి ఫిర్యాదులను పరిశీలించారు. బోజన తయారు గది, డైనింగ్ హాల్ ,మరుగుదొడ్లు మరియు పరిసర ప్రాంతాలను పరిశీలించి పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. పాఠశాల పరిసర ప్రాంతాలను పరిశీలించారు. పరిసరాల్లో పేరుకుపోయిన పిచ్చి మొక్కలను తొలగించాలని నిర్వాహకులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమాల్లో ప్రధానోపాధ్యులు, నిర్వాహకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# తొర్రూర్ ఎస్‌బిఐ లో అగ్ని ప్రమాదం

(మొదటి తరువాయి)



మొదలై,దానితో మరో కంప్యూటర్ లో మంటల చెలరేగాయి.దీంతో బ్యాంక్ నుండి భారీగా పొగ రావడంతో...అప్రమత్తమైన బ్యాంక్ సిబ్బంది పోలీసులకు సమాచారం ఇవ్వగా వెంటనే పోలీసులు వచ్చి స్థానికుల సహాయంతో మంటలు అర్పేశారు. సమాచారం అందుకున్న వర్ధన్నపేట అగ్నిమాపక సిబ్బంది అక్కడికి చేరుకొని పలు సూచనలను చేశారు.ఈ మంటలలో కొన్ని ఫైల్స్,కంప్లైట్స్ బాక్స్,రెండు కంప్యూటర్లు,మరియు కొంత మేరకు ఫర్నిచర్ దగమైందని బ్యాంకు సిబ్బంది తెలిపారు. మహబూబాబాద్ జిల్లాలోని అతిపెద్ద డివిజన్ అయినా తొర్రూర్ పట్టణంలో ఇంతవరకు ఫైర్ స్టేషన్ లేకపోవడం గమనార్ధం...ఇలాంటి ప్రమాదాలు మరల పునరావృతం జరగకుండా ఉండాలని ఇలాంటి ప్రమాదాలకు అందుబాటులో తొర్రూర్ పట్టణంలోని ఒక ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయాలని స్థానికులు కోరారు.

## తీన్మార్ మల్లన్నకు స్వాగతం పలికిన కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్



తరంగాలు /కాజీపేట :కాజీపేట పట్టణం 62వ డివిజన్ ప్యారడైజ్ గార్డెన్లో బీసీ మండల్ జయంతి సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్సీ తీన్మార్ 62వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలికారు. వారితోపాటు బొందియాల్, కూకట్ల రమేష్, ముప్పిడి శ్రీనివాస్, పాల్గొన్నారు.

# ఆర్యవైశ్యులను అన్నివిధాలుగా ఆందుకుంటాం

(మొదటి తరువాయి)

అధ్యక్షుడు బిజ్జాల అనిల్ కుమార్ అధ్యక్షత వహించగా ,ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. సమాజంలో సేవా కార్యక్రమాలు చేపట్టడంలో ఆర్యవైశ్యులు ముందు ఉంటారని కొనియాడారు. సంఘాలు ఏర్పాటు చేసుకొని సేవ చేయడం అభినందనీయం అన్నారు. ఆర్యవైశ్య కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం తన వంతు సహాయ సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. గతంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం 30 లక్షల రూపాయలు మంజూరు అయ్యాయని, ఆర్యవైశ్యులు తెలుపగా, మౌన నిర్మాణం కోసం మరిన్ని నిధులు





మంజూరు చేస్తానని తెలిపారు. ఆర్యవైశ్య కులస్తులందరూ ఒకే చోట చేరి వనభోజనాలు ఏర్పాటు చేసుకోవడం ఎంతో అభినందనీయమని , కుటుంబ సభ్యులందరూ ఒకే చోట చేరి మన భోజనాలు నిర్వహించుకోవడం అభినందనీయమని ఆనందంగా గడపడం తనకు ఎంతో ఇష్టమని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రజలు తనకు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వివిధ ఆర్యవైశ్య సంఘాల ప్రతినిధులు, ఆర్యవైశ్య కులస్తులు,తదితరులు పాల్గొన్నారు.

# బహుజన రాజ్యాధికారం కోసం పోరాటం చేయాలి

(మొదటి తరువాయి)

విగ్రహ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా మున్సిపాలిటీ పరిధి సర్వాపురంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వ్యవసాయ మార్కెట్, ఆర్డిఓ కార్యాలయం,ఎమ్మెల్యే కార్యాలయం మీదుగా బస్టాండ్,అంగడి సెంటర్, అంబేద్కర్ సెంటర్ నుండి పాకాల సెంటర్ వరకు గౌడ కులస్తులు సుమారు 500 ద్విచక్ర వాహనాలతో బారీ ర్యాలీ నిర్వహించారు.అనంతరం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ కమిటీ అధ్యక్షుడు సోల్తి సారయ్య గౌడ్, గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ ల అధ్యక్షతన వేడుకలు జరగగా ముఖ్య అతిథులుగా ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ఓబీసీ చైర్మన్ డాక్టర్ కత్తి వెంకటస్వామి గౌడ్, మోకుదెబ్బ జాతీయ అధ్యక్షులు అమరవేణి నర్సాగౌడ్, జాతీయ సెక్రటరీ జనరల్ రాగుల సిద్దిరాములు గౌడ్, కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా అధికార ప్రతినిధి తక్కల్లపల్లి రవీందర్ రావు



హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ కత్తి వెంకటస్వామి గౌడ్ మాట్లాడుతూ జనాభాలో తక్కువ శాతం ఉన్న ఆదిపత్యవర్ణాలు రాజ్యాధికారం ఏలుతున్నారని అన్నారు. కులగణన జరగకుండా కొన్ని శక్తులు అడ్డుకుంటున్నాయని దీంతో రాజ్యాధికారంలో బహుజనులు అధికారం కోల్పోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బీసీలకు పెద్దపీట వేస్తున్నదని, గౌడ కులస్తులకు ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా నేడు దశలవారీగా నెరవేరుస్తున్నారని అందుకు ఉదాహరణ త్వరలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పిసిసి చీఫ్ పదవి గౌడ బిడ్డకు కేటాయిస్తున్నట్లు ప్రకటనలు రావడం నిదర్శనమన్నారు. బీసీలు ఏకమై రాజ్యాధికారాన్ని కైవసం చేసుకునే దిశగా ఎదగాలని ఈ సందర్భంగా డాక్టర్ కత్తి వెంకటస్వామి పిలుపునిచ్చారు. మోకుదెబ్బ జాతీయ అధ్యక్షులు అమరవేణి నర్సాగౌడ్ మాట్లాడుతూ గౌడ కులస్తుల ఐక్యతతోనే అన్ని హక్కులను సాధించుకోవచ్చని తెలిపారు. సర్దార్ సర్వాయి పాపన్న స్ఫూర్తితో బహుజనులు ఏకం కావలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. గౌడ కులస్తుల సమస్యల పరిష్కారం కోసం మోకుదెబ్బ గ్రామస్థాయి నుండి బలోపేతం చేయాలని ఆయన కోరారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి తక్కల్లపల్లి రవీందర్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత గౌడ కులస్తుల కోసం ప్రత్యేక చొరవ చూపుతుందన్నారు. తాడి చెట్లు ఎక్కేటప్పుడు ప్రమాదాలు జరగకుండా రాష్ట్రవ్యాప్తంగా కాటమయ్య రక్షణ కవచాల పేరుతో సేఫ్టీ మోకులను పంపిణీ చేస్తున్నదని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఇటీవల ప్రకటించిన నామినేటెడ్ పదవుల్లో గౌడ కులస్తులకు మొదటి ప్రాధాన్యత ఇస్తున్నదని అలాగే కాంగ్రెస్ పీసీసీ చీఫ్ పదవి గౌడ బిడ్డలకు రాబోతున్నదని రవీందర్ రావు తెలిపారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్,జాతీయ ప్రధాన కార్యదర్శి కొండాపురం బాలరాజు గౌడ్, యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాగుల కిరణ్ కుమార్ గౌడ్,వరంగల్ కామారెడ్డి జిల్లాల అధ్యక్షులు గోపాగాని వెంకట్ గౌడ్,కొండగొని రవి గౌడ్,రాష్ట్ర ప్రచార కార్యదర్శి గోడిశాల సదానందం గౌడ్,రాష్ట్ర కార్యదర్శి మద్దెల సాంబయ్య గౌడ్, నాయకులు శీలం వీరన్న గౌడ్, మచ్చిక రాజు గౌడ్,బోడిగే మల్లేశం గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు జూలూరి హరిప్రసాద్ గౌడ్,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పంజాల వెంకట్ గౌడ్, జిల్లా కార్యదర్శి కొండి రాము గౌడ్, జిల్లా కోశాధికారి మర్ద గణేష్ గౌడ్, జిల్లా సలహాదారుడు రామగోని సుధాకర్ గౌడ్,డివిజన్ అధ్యక్షులు కందుల శ్రీనివాస్ గౌడ్, గుర్రం ప్రభాకర్ గౌడ్, డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నాంపల్లి వెంకట్ గౌడ్, చెన్నారావు పేట మండల అధ్యక్షులు గోడిశాల మల్లయ్య గౌడ్,నల్లబెల్లి మండల అధ్యక్షులు పెరుమాండ్ల రాజ్ కుమార్ గౌడ్,గండి లింగయ్య గౌడ్, వల్లాల శ్రీహరి గౌడ్,మాదాటి శ్రీనివాస్ గౌడ్, దొమ్మటి పురుషోత్తం గౌడ్ గంధసిరి సాంబరాజు గౌడ్, తిప్పని రవీందర్ గౌడ్, బీసీ ప్రజా సంఘాల నాయకులు ద్యాగల శ్రీనివాస్ ముదిరాజ్,అబోతు రాజు యాదవ్ వివిధ మండలాలకు చెందిన గౌడ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

